నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
ఆదివారం | జనవరి 28, 2024 | www.navatelangana.com

10కి ప్రత్యేక తరగతులు ఉన్నట్టా? లేనట్టా?

నవతెలంగాణ-రామారెడ్డి



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు ప్రైవేటుకు ధీటుగా, ప్రతి విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఉత్తమ ఫలితాలు రావాలనే ఉద్దేశంతో పాఠశాలలో ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేసి, రోజువారీగా ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులచే ప్రత్యేక తరగతులను నిర్వహిస్తుంటే, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల బాలురలో శనివారం ప్రత్యేక తరగతులు నిర్వహించకపోవడంతో విద్యార్థులు చదువులో నష్టపోయే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆదేశాలను కూడా ఉపాధ్యాయులు, సమయపాలన పాటించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విషయంపై ఎంఈఓ యోసఫ్‌ను వివరణ కోరగా సమయపాలన పాటించకపోవడంపై, ప్రత్యేక తరగతుల పట్ల నిర్లక్ష్యంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

18 ఏండ్లలోపు పిల్లలకూ మద్యం విక్రయం

- పట్టించుకోని ఆబ్కారీ శాఖ అధికారులు

నవతెలంగాణ-వర్ని



18 సంవత్సరాలలోపు పిల్లలకు మద్యం అమ్మవద్దని నిబంధనలు ఉన్నా.. కొందరు వైన్స్ యాజమానులు ఆ నిబంధనలు పట్టించుకోవడం లేదు. ఇష్టానుసారంగా మద్యం విక్రయాలు చేపడుతున్నారు. అందుకు నిదర్శనం వర్ని మండల కేంద్రంలోని ఎమ్.ఆర్.కె. వైన్స్ వెనుక ఉన్న పర్మిట్ రూమ్‌లో ఇద్దరు బాలురు మద్యం సేవించడమే. కనీసం 15 సంవత్సరాలు లేని ఇద్దరు బాలురు వైన్స్ పక్కనే గల పర్మిట్ రూములో మద్యం సేవించారు. అయినప్పటికీ ఆబ్కారీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

155 మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులు..

- వాళ్లిద్దరూ ఎస్‌జీటీలే
- పదవ తరగతి సిలబస్ 50శాతం మాత్రమే పూర్తి
- అయోమయంలో విద్యార్థులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 155 మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులున్నారు. దీంతో ప్రధానంగా పదో తరగతి విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పలుమార్లు సంబంధిత విద్యాశాఖ అధికారులకు ఆ గ్రామస్తులు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతపై విన్నవించినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు నెలల్లో పదవ తరగతి విద్యార్థుల పరీక్షలు రాయాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 50శాతం సిలబస్ కూడా పూర్తి కాలేదని విద్యార్థులు చెబుతున్నారు.

మండలంలోని కందకుర్తి గ్రామంలో ప్రైమరీ స్కూల్‌లో 1038 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. జెడ్పీహెచ్ఎస్‌లో 155 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అయితే హైస్కూల్‌కు కేవలం ఇద్దరు ఎస్‌జీటీ ఉపాధ్యాయులు మాత్రమే ఉండగా.. ఐదవ తరగతి వరకు ఒకే ఒక ఉపాధ్యాయురాలు విద్యా బోధన అందిస్తున్నారు. 6 నుంచి 10వ తరగతి వరకు 9 మంది ఉపాధ్యాయులు అవసరం ఉండగా.. కేవలం ముగ్గురుని డిప్యూటేషన్‌పై పంపడం ఎంతవరకు సమంజసమని విద్యార్థుల తల్లి దండ్రులు ప్రశ్నిస్తు న్నారు. వారు నెలలో 6 నుంచి 8 రోజులు మాత్రమే పాఠశాలకు హాజరవుతున్నారు. మిగతా రోజులలో రెండు, మూడు తరగతులను కలిపి బోధన చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. హైస్కూల్ విద్యార్థులకు సీనియర్ అసిస్టెంట్లు ఉండాల్సి ఉండగా కేవలం ఇద్దరు మాత్రమే ఎస్జిటి టీచర్లతో కొనసాగిస్తున్నారు. గత ఏడు సంవత్సరాల కిందట ఈ పాఠశాలను పదవ తరగతికి అప్‌గ్రేడ్ చేశారు. అప్పటి నుంచి రెండు మూడు సంవత్సరాలు 100శాతం ఉత్తీర్ణత సాధించినప్పటికీ ఉపాధ్యాయుల కొరతతో విద్యా బోధన సరిగా జరగడం లేదు. వెంటనే పాఠశాలకు అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని ఎస్ఎంసి కమిటీ చైర్మన్‌లు తస్లీమ్ బేగం, నిస్సార్ బేగ్ కోరుతున్నారు.



కందకుర్తిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల

ఉపాధ్యాయుల కొరత తీర్చాలి



తమ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలి. స్థానిక ప్రజా ప్రతినిధులకు, ఉన్నతాధికారులకు సమస్యలను విన్నవించినా ఇంతవరకు ఉపాధ్యాయులను నియమించడం లేదు. పిల్లలకు సంపూర్ణమైన విద్య అందేది ఎలా?.

- తస్లీమ్ బేగం ఎస్ఎంసి కమిటీ చైర్మన్.

విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి



ఐదు తరగతులకు ఒకే ఒక ఉపాధ్యాయురాలని కేటాయించడం ఎంతవరకు సమంజసం. పేపర్‌మిల్లు నుంచి మరో ఉపాధ్యాయురాలిని ఏర్పాటు చేసినప్పటికీ ఇంగ్లీష్, తెలుగు, సబ్జెక్టులను బోధిస్తూ ఉండగా మిగతా తరగతులను ఒకే ఒక ఉపాధ్యాయురాలు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాఠశాలకు సరిపడా ఉపాధ్యాయులను నియమించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి. ఉపాధ్యాయురాలు తరగతి గది వరండాలో విద్యార్థులను కూర్చోబెట్టి రెండు తరగతులను చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

- నిస్సార్ బేగ్ ఎస్ఎంసి కమిటీ చైర్మన్

రక్తహీనత నివారణ కోసం..

ఎనిమియా ముక్త భారత్

- కొనసాగుతున్న కార్యక్రమం
- షెడ్యూల్ వారీగా మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-రాజంపేట్

మారుతున్న కాలంతో పాటు మారుతున్న జీవనశైలిలో భాగంగా మహిళలు బాలికల్లో అనేకమైనటువంటి ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. ఇందులో భాగంగా మహిళలు ఎక్కువ మొత్తంలో రక్తహీనతతో బాధపడుతున్నట్టుగా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఇందుకుగానూ కేంద్ర ప్రభుత్వం బాలికల్లో, మహిళల్లో రక్తహీనతను తగ్గించేందుకు గాను ఎనిమియా ముక్త భారత్ కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు రక్తహీనత నివారణ మాత్రాలను పంపిణీ చేస్తున్నారు. రక్తహీనత బారిన పడినటువంటి మహిళలను బాలికలను ఆరు వర్గాలుగా విభజించి వారికి మాత్రలను అందజేస్తున్నారు.

రాజంపేట్, ఎర్రపహాడ్ పిహెచ్‌సి పరిధిలో 2450 మంది విద్యార్థులకు మాత్రలను అందజేయాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆర్‌బిఎస్‌కే సిబ్బంది గ్రామంలో తిరిగి ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందిస్తున్నారు. వైద్య సిబ్బంది, బృందాలు పాఠశాలలో విద్యార్థులకు ఈ మాత్రలను అందజేస్తున్నారు. వైద్య సిబ్బంది పాఠశాలకు వచ్చే ముందు రోజు సమాచారం అందజేస్తున్నారు.

ఏ వయసు వారికి వస్తుంది?

ఆరేళ్ల నుంచి ఐదేళ్ల వయసున్న చిన్నారులు, ఐదు నుంచి 10 ఏళ్ల వయసున్న పిల్లలు, పది నుంచి 19 ఏళ్ల విద్యార్థులు గర్భిణీలు, బాలింతలు, రక్తహీనతతో భారీపడే అవకాశం అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమానికి సంబంధించిన వైద్య సిబ్బంది ప్రతి పాఠశాల, కళాశాలను సందర్శించి ఎనిమిది నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులకు మాత్రలు అందజేస్తున్నారు.



రక్తహీనతపై అవగాహన కల్పిస్తున్న అధికారి

విద్యార్థులు పౌష్టికమైన ఆహారం తీసుకోవాలి



విద్యార్థుల పౌష్టికమైన ఆహారం తీసుకోవాలి. విద్యార్థులు టీ తాగడం తగ్గించాలి. పాలను తాగడం ద్వారా ఐరన్ లభిస్తుంది. విద్యార్థులు సిట్రిక్ ఆమ్లాలకు సంబంధించినటువంటి పండ్లను తీసుకోవాలి. విద్యార్థుల్లో రక్తహీనత మాత్రలు పంపిణీ 20 రోజుల పాటు కొనసాగుతుంది. **- ఆర్‌బిఎస్‌కే మండల వైద్యాధికారి హరీష్ అన్నారు.**

పది పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- జెడ్పి వైస్ చైర్‌పర్సన్ రజిత యాదవ్



నవతెలంగాణ-ఎడపల్లి

రానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని జెడ్పి ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2013, 2014 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకువచ్చి పాఠశాలలోని 78 మంది బాలబాలికలకు ఉచితంగా పరీక్ష అట్టలతో పాటు పెన్నులను బహుకరించారు. ఈ కార్యక్రమానికి జెడ్పి ఉపాధ్యక్షురాలు రజిత యాదవ్‌తోపాటు ప్రధానోపాధ్యాయులు సాయిలు, ఉపాధ్యాయులు పాండు రంగారావు చేతుల మీదుగా బాల బాలికలకు అందజేశారు.

చట్టలు, హక్కులపై అవగాహన

నవతెలంగాణ-సదాశివనగర్

ఇన్స్‌పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్.డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సదాశివనగర్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో బాలల హక్కులు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, సామాజిక మాధ్యమాల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదకద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రమేష్ చంద్ర మాట్లాడుతూ.. మహిళల రక్షణ చట్టాలు, బాలల హక్కులు, విద్యా హక్కు చట్టాలు, గృహ హింస నిరోధక చట్టాలు, ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. ఏఎస్ఐ గంగాసాగర్ సైబర్ నేరాల గురించి వివరించారు. అలాగే బాలికలు సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని, సమస్యలో ఉన్నప్పుడు సైబర్ క్రైమ్ 1930, చైల్డ్ లైన్ 1098, మహిళా హెల్ప్‌లైన్ 181 సమస్యల్లో ఉన్నప్పుడు సంప్రదించాలని సూచించారు. మండల విద్యాధికారి యూసెఫ్ మాట్లాడుతూ.. మహిళలను బాలికలను గౌరవించాలని గృహ హింస మహిళలపై వేధింపులు జరిగితే సఖి కేంద్రానికి తెలియజేయాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ భానుమతి మాట్లాడుతూ.. లింగ వివక్షత, మత్తు పదార్థాల వినియోగం దుష్పరిణామాల గురించి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమ అధికారి డిపిఎం రమేష్‌బాబు, ఐ.యస్.ఆర్.డి స్వచ్ఛంద నిర్వాహకులు అమృత రాజేందర్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ప్రతినిధులు సాయికృష్ణ, సాయి ప్రణీత్, మానవ అక్రమ రవాణ సిబ్బంది రాజేంద్ర కుమార్, ఏపీఎం రాజారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రావు, సంస్థ ప్రతినిధులు జంగం మహేష్, అర్ల విఠల్‌రావు, రవళి, రమాకాంత్, సంజీవ్, సాయి శ్రద్ధ, సంతోష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


అధ్యాపకులు ఉజ్మా సుల్తాకు అభినందన

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్)లో సూక్ష్మ జీవశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ ఉజ్మా సుల్తాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఆమెను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రాధిక, వైస్ ప్రిన్సిపాల్ వి.రేణుక, అకాడమిక్ కోఆర్డినేటర్ కె.వనజతో పాటు కళాశాల అధ్యాపక బృందం అభినందించింది.

ఎమ్మెల్యేను కలిసిన మద్దెల

నవతెలంగాణ-సదాశివనగర్



కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను శనివారం కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్చం అందించారు. ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పనితీరు మారకపోతే చర్యలు

- అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

అధికారులు పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావు అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని పలు పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని సభాదృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా కొన్ని గ్రామాల పాఠశాలలోని ఉపాధ్యాయులు మద్యం సేవించి విధులు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి వచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారిని నిలదీశారు. వీటిపై మండల విద్యశాఖ అధికారి దేవిసింగ్‌ను ఎమ్మెల్యే వివరణ కోరగా.. సరైన సమాధానం చెప్పకుండా తాడబడటంతో దీన్ని బట్టి మండల ఉపాధ్యాయుల తీరు పని చేసే విధానం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చుని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖలో భాగంగా నిర్మించిన రైతు వేదికలో రైతులకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేశారా అని ప్రశ్నించగా వ్యవసాయ శాఖ అధికారి నదీమ్ ఉద్దేన్ గ్రామాల వారిగా రైతులకు సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని చెప్పగా రైతు వేదికలు నిర్మించింది రైతుల సమావేశం కోసమేనని ఖచ్చితంగా రైతు వేదికలోనే సమావేశం ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పలు శాఖల అధికారుల పని తీరు సరిగ్గా లేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వివరణ కోరి వారి పనితీరుపై అసహన వ్యక్తం చేశారు. ఇక నుంచి అధికారులు పనితీరును మార్చుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీఓ రాణి, తహసీల్దార్ దశరథ్, ఎంపిఓ సూర్యకాంత్, జడ్పిటిసి చంద్రబాగా, సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ జాఫర్‌షా, ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వివరాలు

ఈ నెల 30లోగా ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఫోటోలు తీసుకుని వాటికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ నెల 30 లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుంచి శనివారం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలోని వివిధ మండల తహసీల్దార్లు, వివిధ శాఖల ఇంజనీర్లతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని మండలాల వారీగా మంజూరైన ఇండ్లు, పూర్తయిన, వివిధ దశల్లో ఉన్న ఇండ్లు వివరాలను సేకరించి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులకు పూర్తి సమాచారం అందజేయాలని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్లు, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఐడి నెంబర్ల వారిగా గృహాలు ఏ దశలో ఉన్నాయో వాస్తవ వివరాలను సేకరించి నివేదిక రూపంలో పంపాలని కోరారు. ఉపాధి హామీ కింద ఎల్లారెడ్డి, కామారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల్లో మెటీరియల్ కాంపోనెంట్ కింద ఒక్కొక్క నియోజకవర్గానికి నాలుగు కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గంలోని మూడు మండలాలకు రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు చెప్పారు. ఈ నిధులతో గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం పనులు చేపట్టాలని తెలిపారు. సిమెంట్ రోడ్లు నిర్మించడం కోసం ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. పనులు నాణ్యతగా చేపట్టి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, గృహ నిర్మాణ సంస్థ డిప్యూటీ ఇంజనీర్ ప్రసాద్, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజనీర్ మురళి, తహసిల్దార్లు, వివిధ శాఖల ఇంజనీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

'నవతెలంగాణ' సేవలు అభినందనీయం

- సోనియా శంకర్ ఫౌండేషన్ సభ్యులు

నవతెలంగాణ-కామారెడ్డి

డబ్బే ముఖ్యం అనుకుంటున్న ప్రస్తుత రోజుల్లో ప్రజా సమస్యలపై ఉన్నది ఉన్నట్టు ప్రభుత్వానికి తెలియజేస్తున్న నవతెలంగాణ దినపత్రిక సేవలు అభినందనీయమని సోనియా శంకర్ ఫౌండేషన్ సభ్యులు అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం కామారెడ్డి డివిజన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో పాటు విలేకరులను సన్మానించి అభినందించారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. తాము ఎక్కడి నుంచి డబ్బులు తీసుకోకుండా తమ సోనియా శంకర్ ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు తమకు వచ్చిన ఆదాయంలో నుంచి 25 శాతం పేద ప్రజలకు తమకు తోచిన సహాయాన్ని చేస్తున్నామన్నారు. భర్త మృతి చెంది లేదా భర్తలు వదిలేసి పిల్లలతో నివాసముంటున్న మహిళలకు స్వయం ఉపాధి కోసం వారికి బట్టలు కుట్టడం, ఎంబ్రాయిడింగ్ వర్క్, మగ్గం వర్క్ తదితర పనులను నేర్పిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నవతెలంగాణ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా రీజియన్ మేనేజర్ సురేష్, డెస్క్ ఇంచార్జ్ మధు, కామారెడ్డి జిల్లా సర్క్యులేషన్ ఇంచార్జ్ భాస్కర్, నవతెలంగాణ విలేకరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ మేనేజర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

భావి భవిష్యత్తుకు చరిత్ర అధ్యయనం అనివార్యం

- ఓయూ ప్రొఫెసర్ డా.బి.లావణ్య

నవతెలంగాణ-భిక్కనూర్



మాట్లాడుతున్న ప్రొఫెసర్ లావణ్య

విద్యార్థులకు మంచి భవిష్యత్తు, చరిత్ర అధ్యయనం ద్వారానే సాధ్యమవుతుందని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ బి.లావణ్య అన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో గల పీజీ చరిత్ర విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. చరిత్ర అంటే గతం మాత్రమే కాదని వర్తమాన భవిష్యత్తు అంశాలకు సంబంధించిన అధ్యయ నంగా దానిని పరిగణించాలని అన్నారు. విద్యార్థులకు చరిత్రకు సంబంధించిన పలు అంశాలపై, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలపై ఆమె తన ఉపన్యాసం ద్వారా తెలిపారు. చరిత్రలో జాతీయవాద, మార్క్సిస్ట్, విశ్లేషణాత్మక, సబాల్టర్న్ వంటి వివిధ విధానాలు, చరిత్రను రాయడంలో మెథడాలజీ, గత చరిత్రను చదవడం మంచి భవిష్యత్తును నిర్మించడంలో ఎలా సహాయపడుతుందని వివరించారు. చరిత్ర మనల్ని ఎలా మంచి మనిషిగా చేస్తుందని, మహిళల చరిత్ర అధ్యయనం ప్రాముఖ్యతను వివరించారు. చరిత్ర అధ్యయనం దేశ, రాష్ట్ర ఉద్యోగ నియామకాలలో, ఆర్కియాలజీస్టులుగా రాణించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చరిత్ర విభాగాధిపతి డా.రాజేశ్వరి, అధ్యాపకుడు రమేష్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన సర్పంచ్‌లు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు రాష్ట్ర మంత్రి సీతక్కను హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛని అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజవర్గ సర్పంచులు గత ప్రభుత్వంలో సర్పంచులకు జరిగిన ఇబ్బందుల గురించి మంత్రికి వివరించారు. గ్రామపంచాయతీలో అభివృద్ధి చేసిన పనులకు బిల్లులు ఇప్పటివరకు రాలేదని, రాని బిల్లులు వెంటనే చెల్లించాలని ఆమెను కోరారు. అలాగే పదవీకాలం పొడిగించాలన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. సర్పంచుల సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. మంత్రి సీతక్క హామీతో సర్పంచ్‌లు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫిక్, మాజీ ఎంపీటీసీ పతివద్దీన్, మాలోత్ తండా సర్పంచ్ సునీత ప్రకాష్‌నాయక్, నడిమి తండా సర్పంచ్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

సమన్వయ కమిటీ సమావేశానికి కార్మికులు హాజరు కావాలి

- సిఐటియు పిలుపు

నవతెలంగాణ-మద్నూర్

ఈ నెల 28న ఆదివారం మద్నూర్, డోంగ్లి మండలాల అంగన్వాడి, ఆశ, గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల సమన్వయ కమిటీ సమావేశాన్ని ఉదయం 11:30 గంటలకు మేనూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించనున్నట్టు జుక్కల్ నియోజకవర్గం ఇంచార్జ్ సురేష్ గొండ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి. సిఐటియు కామారెడ్డి జిల్లా కన్వీనర్ కె.చంద్రశేఖర్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. కావున మద్నూర్, డోంగ్లి మండలాల కార్మికులందరూ తప్పకుండా హాజరు కావాలని సూచించారు.

రేపు అదనపు తరగతి గది ప్రారంభం

నవతెలంగాణ-బోధన్

మండలంలోని బండారుపల్లి గ్రామంలో మండల పరిషత్ నిధులు 10 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదిని సోమవారం ప్రారంభోత్సవం చేయడానికి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి హాజరవుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. బండారుపల్లిలో కొన్ని సంవత్సరాల నుంచి శిథిలావస్థకు చేరిన పాఠశాలలో విద్యాబోధన కొనసాగుతుండడంతో గ్రామస్తులు విద్యార్థుల పట్ల ఆందోళన చెందారు. దాంతో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.10.00 లక్షల నిధులతో నూతనంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి భవనాన్ని నిర్మించారు. విద్యార్థుల సౌకర్యార్థం అదనపు తరగతి గది నిర్మించడంతో గ్రామస్తులు, సర్పంచ్ చంద్రకళ సాయిలు ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

భారీగా పోలీస్ అధికారుల బదిలీలు

- ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో బదిలీ



నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశానుసారం జిల్లాలోని భారీగా పోలీస్ ఉన్నతాధికారులు బదిలీ ఉత్తర్వులు శనివారం వెలువడ్డాయి. పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా పనిచేసిన బి.సురేష్‌బాబు ఐజిపి మల్టీ జోన్‌కు రిపోర్టు చేయవలసిందిగా ఉత్తర్వులు వెలువడ్డాయి. హైదరాబాద్‌లోని సిఐడి విభాగం నుండి వచ్చిన సురేష్ బాబు 2022 మే 5న బాధ్యతలు స్వీకరించారు. 20 నెలల కాలంలో శాంతిభద్రతల పరిరక్షణకు విశేష ఋ-కషి చేశారు. కాగా వీరి స్థానంలో సిద్దిపేట రెండవ టౌన్ ఎస్ హెచ్ గా పనిచేస్తున్న రవికుమార్ ఇక్కడకు రానున్నారు. రూరల్ సీఐ గోవర్ధన్ రెడ్డి కూడా బదిలీ అయ్యారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు కలిగోట్ క్రీడాకారిణి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



ఎంపికైన భవ్యశ్రీ

మండలంలోని కలిగోట్ గ్రామానికి చెందిన ఆకుల భవ్యశ్రీ అండర్-19 జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు సర్పంచ్ చేతన విజయ్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి ఒకటి వరకు నెహ్రు స్టేడియం శివమొగ్గ జిల్లా కర్ణాటక రాష్ట్రంలో జరిగే వాలీబాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారిణిని ఉపసర్పంచ్ నాయిక రాజు, ఎంపీటీసీ జయ గిరిధర్‌గౌడ్, ఎస్ఎంసి చైర్మన్ సత్యనారాయణ, గ్రామ కమిటీ సభ్యులు, వ్యాయమ ఉపాధ్యాయుడు యాదగిరి, గ్రామప్రజలు అభినందించారు.

అవిశ్వాసం నెగ్గిందని అధికారులు తీర్మానం పంపారు

- బీఆర్ఎస్ కౌన్సిలర్ల వెల్లడి



నవతెలంగాణ-ఆర్మూర్

అవిశ్వాసం నెగ్గిందని అధికారులు తీర్మానాన్ని పంపారని బిఆర్ఎస్ కౌన్సిలర్లు తెలిపారు. పట్ట ణ తహసిల్దార్ కార్యాల యం ఎదురుగా గల ప్రెస్ క్లబ్‌లో శనివారం కౌన్సిల ర్లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార దాహంతో వ్యవహరిస్తూ కౌన్సిలర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, చైర్ పర్సన్ పోస్టు ఖాళీగా ఉన్నట్లు ఉత్తర్వులో ఉందని అన్నారు. మున్సిపల్‌లో ఈనెల 4న జరిగిన అవిశ్వాస పరీక్షలో 24 మంది సభ్యులు మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్‌కు వ్యతిరేకంగా చేతులెత్తినందున అవిశ్వాసం నెగ్గిందని, కొత్త చైర్ పర్సన్ ను ఎన్నుకోవడానికి జిల్లా కలెక్టర్ తేదీలను ప్రకటించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను, కౌన్సిలర్లు ఆకుల రాము, జాహీర్, గంగామోహన్ చక్రు, నాయకులు సుంకరి రంగన్న రెహమాన్ అన్నారు. వాస్తవానికి మున్సిపల్‌లో 36 మంది కౌన్సిలర్ ఉండగా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి ఎక్స్ అఫీషియోగా ఓటు హక్కు కల్పించలేదన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియోగా పేరు నమోదు చేసుకొని కౌన్సిలర్లతో పాటు కూర్చొని ఓటు వేశారన్నారు. మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ ద్వంద వైఖరి అవలంభిస్తూ ఓటమి చెందిన తర్వాత మున్సిపల్ కౌన్సిల్‌కు ఏ విధంగా వస్తారన్నారు. టెక్నికల్‌గా బలపరీక్ష తేదీ ఖరారు ఉత్తర్వు జారీకావడంలో జాప్యం జరుగుతుందన్నారు. 4 సంవత్సరాల పాలనలో పట్టణాన్ని ఎలాంటి అభివృద్ధి చేయకుండా మున్సిపల్ చైర్ పర్సన్ అధికార దాహంతో వ్యవహరించారని విమర్శించారు. గత మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ కారు గుర్తుతో పోటీ చేసి గెలిచి, కాంగ్రెస్ పంచన చేరి వారితో ఒత్తిడి చేయిస్తున్నారన్నారు.అవిశ్వాసం నెగ్గిందని ఆర్డిఓ, కమిషనర్ ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపిన ప్రతుల కాపీలను ప్రదర్శించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పోస్టు ఖాళీ ఉందని, ప్రభుత్వం ఏ విధంగా ఉత్తర్వు జారీ చేసిందని వారు ప్రశ్నించారు. ఏడాది కాలవ్యవధి ఉన్న మున్సిపల్‌లో కౌన్సిలర్లకు ప్రలోభాలకు గురిచేసి వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్నారన్నారని దుయ్యబట్టారు. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గతంలో పండిత్ వినీత పవన్ మంచి వ్యక్తి అని భావించి చైర్ పర్సన్ పదవి ఇస్తే వెన్నుపోటు పొడిచి తగిన గుణపాఠం నేర్పించారన్నారు. అవిశ్వాసం వీగిపోయిందని భావిస్తే మున్సిపల్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకలకు చైర్ పర్సన్ వినీత ఎందుకు హాజరు కాలేదని వారు ప్రశ్నించారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఆర్డీవో వినోద్ కుమార్ మీడియా సమావేశంలో అవిశ్వాసం నెగ్గిందని ప్రకటించడం వాస్తవం కాదా.. అని వారన్నారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వులో మాజీ చైర్మన్ అని పేర్కొనడాన్ని వారు ప్రస్తావించారు. ఆర్డీవోపై కాంగ్రెస్ నాయకులతో ఒత్తిడి తీసుకొచ్చి మరో తీర్మానం పంపినట్లు తెలిసిందన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ వర్గం వారు మద్దతు ఇవ్వాలని కోరుతు కౌన్సిలర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నును ఇన్చార్జి చైర్మన్‌గా బాధ్యతలు ఇచ్చి, చైర్మన్ ను ఎన్నుకోవడానికి తేదీని ప్రకటించాలని కోరారు. మున్సిపల్ విషయంలో కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకొని మైనార్టీ నాయకుడు షేక్ మున్నుకు ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వకుండా అడ్డుకుంటే వచ్చే లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మైనార్టీలు మద్దతు ఇవ్వాలా.. వద్దా.. అనే విషయంపై ఆలోచిస్తామన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు ఇట్టడి నర్సారెడ్డి, ఇలియాస్, భారడ్ రమేష్, లిక్కి శంకర్, వనం శేఖర్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజా నరేందర్, బీఆర్ఎస్ నాయకులు అతిక్, ఖాందేష్ సత్యం పాల్గొన్నారు.

జాతీయ పురస్కారం పొందిన కందకుర్తి యాదవరావుకు సన్మానం

నవతెలంగాణ-కంఠేశ్వర్



యాదవ రావును సన్మానిస్తున్న దృశ్యం

తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఇందూరు నిజామాబాద్ అధ్యక్షులు కిరణ్ దేశ్‌ముఖ్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కందకుర్తి గ్రామానికి చెందిన బ్రాహ్మణబిడ్డ కందుకుర్తి యాదవ రావుకి సాహిత్యంలో జాతీయ పురస్కారం వచ్చినందున నిజామాబాద్ నగరంలోని బాలాజీ దేవాలయం వెనుకాల ఉన్న కందకుర్తి యాదవరావు స్వగృహంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కిరణ్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ.. కందుకుర్తి యాదవ రావు తెలుగు, మరాఠీ, హిందీ భాషల్లో సుమారు 700లకు పైగా చరిత్ర పరిశోధనలు చేసి జిల్లాకే ఒక గర్వకారణంగా నిలిచాడని కొనియాడారు. యాదవరావు తన ఇంట్లోలోనే ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం సభ్యులు, ప్రధాన కార్యదర్శి రొట్టె సురేష్ శర్మ, ఉపాధ్యక్షులు ఉదయ్ బోధంకర్, పురుషోత్తం పట్వారి, సభ్యులు లక్ష్మి నారాయణ, భరద్వాజ్, రమేష్ కులకర్ణి, జనగామ చంద్రశేఖరశర్మ, కోస్లీ చంద్రశేఖర్, నాగేపూర్, మాజీ సర్పంచ్ గుండెరావు, ప్రొఫెసర్ చంద్రశేఖర్, మల్లికార్జున్, రొట్టె వీణా, యాదవ రావు, కుమారుడు చరిత్ర. పరిశోదకుడు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జిఎస్‌లో ఘనంగా అంతర్గత క్రీడా పోటీలు



నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని నవ్యభారతి గ్లోబల్ పాఠశాలలో అంతర్గత క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు నాలుగు గ్రూపులుగా అమెజాన్, నైల్, టీ గ్రీస్, తేమ్స్‌గా విభజించి నర్సరీ నుండి మూడవ తరగతి వరకు, నాలుగో తరగతి నుండి పదవ తరగతి వరకు క్రీడాకారులకు క్రీడా పోటీలను నిర్వహించారు. నర్సరీ నుండి మూడో తరగతి వారికి రీక్రియేషన్ గేమ్స్, రన్స్, 4వ తరగతి నుండి పదవ తరగతి వరకు క్రీడాకారులకు 60 మీటర్స్ 100, 200 మీటర్, వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ క్రీడలు నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్మన్ కే.సంతోష్ కుమార్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి లు హాజరై మార్చ్‌ఫాస్ట్ గౌరవ వందనం స్వీకరించి క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కల్చరల్ పోటీలతో పాటు పాఠశాల క్రీడా దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందని వారన్నారు. తమ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ అథ్లెటిక్స్ హ్యాండ్ బాల్, కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో రాణిస్తున్నారని అన్నారు. క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు సైతం క్రీడలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు మెడల్స్ మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఆర్ లత, వైస్ ప్రిన్సిపాల్ సరిత, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో ఎలాంటి సమస్యనైనా అధిగమించవచ్చు

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

సమస్యలు ఎదురైనప్పుడు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే ఎలాంటి సమస్యనైనా అధిగమించవచ్చని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిజామాబాద్ నగరంలోని పోలీస్‌పరేడ్ మైదానంలో విద్యార్థినులకు స్వీయ ఆత్మ రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జడ్జి కె.సునీత, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా తదితరులు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ.. బాలికలు, మహిళలు శారీరకంగా, మానసికంగా దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని, అప్పుడే ఎలాంటి సవాళ్లనైనా ధైర్యంగా ఎదుర్కోగలుగుతారని అన్నారు. మహిళలు, బాలికల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు అమలు చేస్తున్నాయని, వాటి పట్ల అవగాహన ఏర్పర్చుకోవాలని హితవు పలికారు. ఏదైనా సంఘటన జరిగితే తమలోతాము కుమిలిపోకుండా తల్లిదండ్రులు, టీచర్ల దృష్టికి తేవాలని సూచించారు. సంబంధిత చట్టాలను అనుసరిస్తూ బాధిత మహిళలు, బాలికలకు న్యాయం జరిపించేందుకు, నిందితులకు శిక్ష పడేలా పోలీస్, న్యాయ వ్యవస్థలు కృషి చేస్తాయని, జిల్లా యంత్రాంగం తోడ్పాటును అందిస్తుందని భరోసా కల్పించారు. బయటకు చెబితే ఏమవుతుందో అనే భయం కారణంగా చాలా మంది అవాంఛనీయ ఘటనల గురించి మిన్నకుండిపోతున్నారని, ఇది ఎంతమాత్రం సరైనది కాదని హితవు పలికారు. ఎవరైనా అనుచితంగా, అమర్యాదకరంగా ప్రవర్తిస్తే, అలాంటి వారిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థినులకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పిస్తూ, వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థినులను కలెక్టర్ అభినందిస్తూ.. జీవితంలో ధైర్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బాలికలు, యువతులకు స్వీయ ఆత్మరక్షణ అవసరం అని గుర్తించిన ప్రభుత్వం, ఆయా పాఠశాలల్లో సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులను ఏర్పాటు చేసిందని, నెల రోజుల పాటు శిక్షణ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ ఐపీఎస్ చైతన్య, జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్‌రెడ్డి, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవిదాస్ చాండక్, జీసీడీఓ లలిత, సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



కరాటే విద్యార్థిని అభినందిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్/నిజామాబాద్‌సిటీ

చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి విద్యార్థినులకు పిలుపునిచ్చారు. జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో 'బేటీ బచావో - బేటీ పడావో' నినాదంతో నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో తమదైన శైలిలో రాణిస్తూ ప్రతిభను చాటుకుంటున్నారని అన్నారు. ఇదివరకటితో పోలిస్తే పరిస్థితిలో చాలావరకు మార్పు వచ్చిందని, చదువుతో పాటు క్రమశిక్షణలోనూ బాలికలదే పైచేయిగా నిలుస్తోందన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని హితవు పలికారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, అంకితభావంతో ఆ దిశగా కృషి చేస్తూ గమ్యానికి చేరుకోవాలని హితబోధ చేశారు. బాలికలపట్ల తల్లిదండ్రులు సైతం వివక్షను ప్రదర్శించకుండా వారిని ఉన్నత విద్యాభ్యాసం దిశగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్‌తో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన ఎంతో మెరుగుపడిందని గుర్తు చేశారు. ఒకవిధంగా చెప్పాలంటే ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలలే కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నాయని, ప్రభుత్వ బడులలో చదువుకున్న అనేకమంది ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారని అన్నారు. నేటి పరిస్థితుల్లో చదువుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాలు లభించడం సాధ్యపడదని, చక్కగా చదువుకుని ప్రతిభను పెంపొందించుకుంటే ప్రైవేట్ రంగంలోనూ నాలుగింతలు ఎక్కువ వేతనంతో కూడిన ఉద్యోగాలు పొందవచ్చని సూచించారు. కాగా, అంగన్వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన సేవలందేలా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఐసీడీఎస్ ద్వారా అమలు చేస్తున్న సేవల గురించి అవగాహనా పెంపొందించుకుని, అర్హులైన ప్రతిఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలికల ప్రాధాన్యతను చాటుతూ విద్యార్థినులు ఆలపించిన గేయాలు అలరింపజేశాయి. పలువురు విద్యార్థినులకు సైకిళ్లతోపాటు వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అంతకుముందు విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ ఎస్.జయరాం, డీడబ్ల్యూఓ రసూల్‌బీ డీఈఓ దుర్గాప్రసాద్, జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ యాదిరెడ్డి

బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు సన్మానం



మహేష్‌ను సన్మానించిన పలువురు

నవతెలంగాణ-కంఠేశ్వర్

హైదరాబాద్‌లోని ఫతే మైదాన్ క్లబ్‌లో నూతనంగా ఎమ్మెల్సీగా ఎంపికైన నిజామాబాద్ జిల్లా బీసీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను శనివారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పొన్నం ప్రభాకర్ గౌడ్, వీహెచ్ హనుమంతరావు, ఆకుల లలితరాఘవేందర్, బీసీ రాష్ట్ర నాయకులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల రాఘవేందర్, బీసీ జేఏసీ చైర్మన్ బొబ్బిలి నరసయ్య తదితరులు బీసీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బీసీలంతా ఒక తాటిపైకి రావడానికి నిజామాబాద్ జిల్లాలో త్వరలో భారీ ఎత్తున మేమెంతో మాకంత అనే నినాదంతో బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని నిర్ణయించామన్నారు. ఈ సభకు రాష్ట్ర బీసీ మంత్రులు, జాతీయ బీసీ నాయకులు వస్తున్నారని. ఈ సభని రాష్ట్రంలోని బీసీ నాయకులు బిసి సోదర, సోదరీమణులు అందరూ విచ్చేయాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎనుగందుల మురళి,తెలంగాణ బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే గణేశ్, బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవంత్, బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి శివకుమార్ ముదిరాజ్, నిజామాబాద్ నగర అధ్యక్షులు రతన్, మహిళ అధ్యక్షురాలు స్వప్న, నాయకులు పాల్గొన్నారు.

టెస్ట్ మ్యాచ్‌ను వీక్షించిన 'మిసిమి' విద్యార్థులు



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న భారత్, ఇంగ్లాండ్ టెస్ట్ మ్యాచ్‌ను మండల కేంద్రంలోని మిసిమి ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం వీక్షించారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) వారు టెస్ట్ మ్యాచ్ డెవలప్మెంట్‌లో భాగంగా, అదేవిధంగా స్కూల్ విద్యార్థులకు కూడ క్రికెట్‌పై ఆసక్తిని పెంచడానికి చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ప్రతిరోజు పాఠశాలల విద్యార్థులకు 5వేల ఫ్రీ టికెట్స్, ఫ్రీ భోజనం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా మిసిమి ఉన్నత పాఠశాల 8,9,10వ తరగతికి చెందిన 42 మంది విద్యార్థులకు, 9 మంది టీచర్లకు అవకాశం కల్పించారు. టెస్ట్ మ్యాచ్ చూసేందుకు శుక్రవారం రాత్రి పాఠశాల విద్యార్థులు ప్రత్యేక బస్సులు బయలుదేరి వెళ్లారు. శనివారం ఉదయం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఇండియా, ఇంగ్లాండ్ మధ్య మెదటి టెస్ట్ మ్యాచ్ మూడవ రోజు క్రికెట్ ఆటను విద్యార్థులు ఆనందోత్సాహాలతో వీక్షించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బాలి రవీందర్ తెలిపారు.

యూనివర్సిటీ అభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించాలి

- పిడిఎస్‌యూ

నవతెలంగాణ-డిచ్‌పల్లి



మాట్లాడుతున్న నాయకులు

తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో 200 కోట్ల నిధులను కేటాయించాలని పిడిఎస్ యూ యూనివర్సిటీ నాయకులు మోహిత్, రవీందర్ డిమాండ్ చేశారు. శనివారం యూనివర్సిటీ ఓల్డ్ బాయ్స్ హాస్టల్‌లో పిడిఎస్‌యూ యూనివర్సిటీ కమిటీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ యూనివర్సిటీలో విద్యార్థినిలకు హాస్టల్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, యూనివర్సిటీలో ఆడిటోరియం, నూతన హాస్టల్స్ నిర్మించాలని, స్పోర్ట్స్‌కి మినీ స్టేడియం నిర్మించి ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంజనీరింగ్ కోర్సులు పెట్టాలని, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని, రెండవ కేటగిరిలో పిహెచ్‌డి నోటిఫికేషన్ విడుదల చేయాలని, తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో 200 కోట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ నాయకులు అక్షయ్,ఆకాష్, హన్మాండ్లు, శివసాయి, సాయి ప్రకాష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు వితరణ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు వితరణ చేసినట్టు ప్రధానోపాధ్యాయుడు జంగం అశోక్ తెలిపారు. తొర్లికొండ హైస్కూల్లో సబార్డినేట్‌గా పనిచేస్తున్న చిట్యాగల శేఖర్ తండ్రి చిట్యాగల భూమన్న జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు వితరణ చేశారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అశోక్, సంజీవ్ కుమార్, గౌతమి లలిత, చిట్యాల శేఖర్, తదితరులు ఉన్నారు.

కేటీఆర్.. నోరు అదుపులో పెట్టుకో

- సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. నిన్న జరిగిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి 'కనకపు సింహాసనమున శునకము' అనే పదాలు వాడడం సరికాదన్నారు. డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిందని అన్నారు. ప్రజలు కూడా ఈ ఎన్నికల్లో మార్పు కోరుకొని గత నియంత్రపాలనను అంతమొందించి కాంగ్రెస్‌ను అధికారం తెచ్చి సుమారు 50 రోజులే అవుతున్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పది సంవత్సరాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కెసిఆర్ మాట్లాడిన తీరుతో ముందున్న వ్యక్తులకు గౌరవం లేని పదాలతో మాట్లాడడంవల్ల తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ భాష అపహాస్యంగా మార్చారని అన్నారు. ప్రస్తుతం మీరు గణతంత్ర దినోత్సవం రోజు ప్రస్తుత ముఖ్యమంత్రిని వర్ణించడం సరికాదని, రాష్ట్ర పాలనపై మాట్లాడే స్వతంత్రం అందరికీ ఉన్నదని, ముందున్న వారి గురించి మాట్లాడేటప్పుడు మీరు చేసిన నియంత పాలన గుర్తు చేసుకొని మాట్లాడాలని కేటీఆర్‌కి హితవు తెలిపారు. ఈ ప్రెస్‌మీట్‌లో సిపిఐ జిల్లా కౌన్సిల్ నాయకులు బి.రఘురాం, అంజల, రాధా కుమార్, ఆనంద్ పాల్గొన్నారు.

ఉత్తమ ఎంపీవోగా భరత్ చంద్ర

- ప్రశంసపత్రాన్ని అందుకున్న భరత్ చంద్ర

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల ఎంపీవోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న భరత్ చంద్ర (75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో) ఉత్తమ ఎంపీవోగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను శనివారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపీపీ సామ పద్మ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మండల ప్రజలకు మరిన్ని సేవలను అందిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ, జడ్పీటీసీ సభ్యురాలు బద్దం నర్సవ్వ, ఎంపీడీవో దామోదర్, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి, బద్దం నర్సారెడ్డి, ముప్కాల్, రెంజర్ల పంచాయతీ సెక్రటరీలు విజయ్ కుమార్, శ్రీనివాస్, ఏపీఎం ప్రసాద్ రావ్, కో ఆప్షన్ సభ్యులు మునిరోద్దీన్, వార్డు సభ్యులు శంకర్ పాల్గొన్నారు.



ఎంపీవోను సన్మానిస్తున్న పలువురు

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE AT NIZAMABAD
I.A. No. 24 of 2024
In
O.S.No. 37 of 2018

Between:
M. Rajashekar & others — **Plaintiffs**
And
District Collector & 137 others.. — **Defendants**

To: Defendant No. 131
Rabiya Sultana w/o Mohammed Khan, aged 42 years r/o:H.No.7-18, Nadipally Village Shivar,Railway station Dichpally, Dichpally Mandal, Dist: Nizamabad.

Whereas the plaintiffs have instituted a suit against you for SUIT FOR DECLARATION OF TITLE AND CONSEQUENT RELIEF FOR RECOVERY OF POSSESSION BY DEMOLISHING THE STRUCTURES RAISED IN AND OVER THE SUIT SCHEDULE PROPERTY AND FOR PERPETUAL INJUNCTION, you are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such question on the 8th day of February 2024 at 10.30 a.m., in the forenoon to answer the claim and you are directed to produce on that day all documents on which you relied in support of your defence.

Take notice that in default of your appearance on the day above mentioned, the suit will be determined in your absence.

//By order of the court//
Yerram Ganapathi,
Advocate, Nizamabad

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE AT NIZAMABAD
LA. No. 25 of 2024
In
O.S.No. 37 of 2018

Between:
M. Rajashekar & others — **Plaintiffs**
And
District Collector & 137 others — **Defendants**

To: Defendant No. 1,,,4,6,7,9,11
Proposed Respondents/Lrs No. 1,4,6,7,9,11
1. Javed s/o Ismail, age 42 years, caste: Muslim r/o:H.No.7-5.Lr of Defendant No.10
2. Athavvulla Khan s/o Mohammed Hafiz Ali, age: major, r/o:7-7/1Lr of Defendant No13
3. Ega Satyanarayana s/o Gangadhar, age, 30 years.occ: Tailor r/o H.No.7-20/3 Lr of Defendant No. 15
4. Mohanlal s/o Bansilal,age:57,r/o:H. No. 7-21/2 Lr of Defendant No.22
5. Ubed Ali s/o Maqbool Ahmed, Major, r/o:H. No.7-30 Lr of Defendant No.26
6. Suraiah w/o Ali, age: major roll.No.5-71 Lr of Defendant No. 118

All are residents of Nadipally Village Shivar, Railway Station Dichpally, Dichpally Mandal, Dist. Nizamabad.

Whereas the plaintiffs have instituted a suit against you for SUIT FOR DECLARATION OF TITLE AND CONSEQUENT RELIE FOR RECOVERY OF POSSESSION BY DEMOLISHING THE STRUCTURES RAISED IN AND OVER THE SUIT SCHEDULE PROPERTY AND FOR PERPETUAL INJUNCTION, you are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such question on the 8th day of February 2024 at 10.30 a.m., in the forenoon to answer the claim and you are directed to produce on that day all documents on which you relied in support of your defence.

Take notice that in default of your appearance on the day above mentioned, the suit will be determined in your absence.

//By order of the court//
Yerram Ganapathi,
Advocate, Nizamabad

అంబేద్కర్‌నగర్ పాలకవర్గ సభ్యులకు సన్మానం


సభ్యులను సన్మానించిన గ్రామ కార్యదర్శి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామపం చాయతీ పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మా నించినట్టు గ్రామ కార్యదర్శి సునీల్‌యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ రజిని కిషోర్ ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సంద˘ర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్పంచ్ మధురా బాయితోపాటు పాలకవర్గ సభ్యులు గ్రామ అభి వృద్ధి కోసం కృషి చేశారని ఆమె పేర్కొన్నారు. నూతనంగా ఏర్పడిన ఈ గ్రామం అనేక సమస్య లు ఉన్నప్పటికీ పాలకవర్గ సభ్యులతో కలిసి అభివృద్ధి పథంలో తీసుకురావడం ఆనందదాయకమని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూసా, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బడిబయటి పిల్లలను పాఠశాలలో చేర్పించిన అధికారులు


పిల్లలను బడిలో చేర్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ-బోధన్

మండలంలోని సంగెం గ్రామంలో విద్యాశాఖ అధికారులు బడి బయటి పిల్లలను గుర్తించి బోధన్ రూరల్ పోలీసుల సహకారంతో శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. బడిబయటి పిల్లల సర్వే ఈ నెల 31 వరకు పొడిగించినందున సర్వేలో భాగంగా సంగం గ్రామంలో పర్యటించారు. స్థానిక పోలీసుల సహకారంతో బడికి రాని హార్డ్‌కోర్ విద్యార్థులను గుర్తించి ఒక్కరిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మరో ఇద్దరిని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో, నిజామాబాద్‌లో ఒక్కరిని మధర్స పాఠశాలకు పంపించినట్లు సీఆర్పీ విజయ్ తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ గిరిధర్, ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి ఉష , రాంచందర్ ఉన్నారు.

ఉత్తమ ప్రిన్సిపాల్‌గా గంగారాం

- కళాశాల అధ్యాపకులు, సిబ్బంది సన్మానం


ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది

నవతెలంగాణ-గాంధారి

గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగారాంను శనివారం కళాశాలలో జరిగిన కార్యక్ర మంలో అధ్యాపకులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. కళాశాల అధ్యాపకులు శాలువాతో సన్మానించి, మెమోం టో అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గంగారాం మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డు దక్కడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అవార్డు వెనుక విద్యార్థులు, అధ్యాపకులు బోధనేతర సిబ్బంది కృషి ఉందని చెప్పారు. వచ్చే నెల మొదటి తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణకు విద్యార్థుల ను సిద్ధం చేయాలని కోరారు. ఫిబ్రవరి 28 నుంచి థియరీ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఇంటర్‌మీడియట్ జిల్లా నోడల్ అధికారి షేక్ సలాంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లెక్చరర్లు పాక రాజగోపాల్, ఎస్.లక్ష్మణ్, లోక శ్రీధర్, జెట్టి విజయ్‌కుమార్, కుర్ల రమేష్, వెంకటస్వామి, సరిత, సుజాత, రాజకుమార్, అంజలి, బోధనేతర సిబ్బంది ఉదయ్, గణేష్‌కుమార్, రహీం, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ తహసీల్దార్‌కు అవార్డు


తహసీల్దార్‌కు అవార్డును అందజేస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-మద్నూర్

ఇటీవల రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో భాగంగా మద్నూర్ తహసీల్దార్ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా విధులు నిర్వహించి ఎన్నికల్లో ఉత్తమ సేవలు అందించినందుకు గానూ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంస పత్రం అందుకున్నారు.

కనీస వేతనం, రెగ్యులరైజేషన్ కోసం పోరాడుదాం


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

కనీస వేతనం రెగ్యులరైజేషన్ కోసం పోరాడుదామని ఐఎఫ్‌టీయూ నాయకులు తెలిపారు. కేజీబీవీ నాన్‌టీచింగ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎడపల్లి కేజీబీవీ పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేజీబీవీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్‌కు ఇప్పటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. పీఎఫ్, ఈఎస్‌ఐ లాంటి ఆరోగ్య, ఉద్యోగ భద్రత లేదన్నారు. కనీస వేతనాలు అమలు కాక, శ్రమదోపిడీకి గురవుతున్నా రన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచుతూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెం.60 కూడా వీరికి అమలు కావడం లేదని వివరించారు. పనిభారం పెరిగినా ఖాళీలు భర్తీ చేయడం లేదన్నారు. ఇంటర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ అయిన కేజీబీవీల్లో పనిభారం మరింత తీవ్రంగా ఉందన్నారు. కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేజీబీవీల్లో పనిచేసిన సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగాల్లో సర్వీస్ వెయిటేజీ ఇవ్వాలన్నారు. ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. కాలేజీలుగా అప్‌గ్రేడ్ అయిన కేజీబీవీల్లో కుక్, స్వీపర్, అటెండర్, స్కావెంజర్ పోస్టుల ను భర్తీ చేయాలన్నారు. కంప్యూటర్, ఒకేషనల్ ట్రైనర్లకు ఫుల్ టైం వేతనాలు ఇవ్వాలన్నారు. ఏఎస్ఎంల నైట్ డ్యూటీలను 03 రోజుల నుంచి ఒక రోజుకు తగ్గించాల న్నారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. చనిపోయిన వారి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్లను తుంగలో తొక్కిన కేసీఆర్ సర్కారుకు గద్దె దింపామని, రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పై డిమాండ్ల సాధన కోసం యూనియన్ నాయకత్వంలో పోరాడుతామన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది రాజమణి, నసీమా, ఉజ్మా, దేవిక, మీరజ్, లక్ష్మీ, సునీత, రుక్మిణి, విజయలక్ష్మి, ఆరీఫా, మహమ్మది తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్ యజమానులు తక్షణమే

తమ లక్ష్యాలను పూర్తి చేయాలి

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్

నవతెలంగాణ-కామారెడ్డి

మిల్లింగ్‌లో వెనుకబడిన రైస్ మిల్లుల యజమానులు తక్షణమే తమ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి కలెక ్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కామారెడ్డి డివిజన్ రైస్‌మిల్ యజమానులతో సీఎంఆర్‌పై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ.. లక్ష్యాలు పూర్తి చే యని మిల్లుల యజమానులకు జరిమానాలు విధిస్తామని తెలిపారు. లక్ష్యం పూర్తి చేయని మిల్లులను సీజ్ చేసి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్‌బాబు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ అభిషేక్‌సింగ్, రైస్‌మిల్లుల యజమానులు, రైస్‌మిల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

మేతకోసం మహారాష్ట్రకు

వలస పోతున్న గొర్రెలు..

నవతెలంగాణ-రెంజల్

తెలంగాణలోని మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న గ్రామాల నుంచి గొర్రెలను కాపరులు మేత కోసం మహారాష్ట్రకు తీసుకువెళ్తున్నారు. ప్రస్తుతం మహారాష్ట్రలో ఆరుతడి పంటలు పూర్తయిన సందర్భంగా పంట చేనుల్లో పడే సోయా, పెసర, లాంటి పంటలు మేతగా దొరికే అవకాశం ఉండటంతో వాటిని మహారాష్ట్రకు తరలిస్తున్నా రు. సుమారు మూడు నెలల వరకు మహారాష్ట్రలోని తలదాచుకుంటూ వాటిని కాపాడుకుంటామని వారు పేర్కొన్నారు. పొలాల్లోనే ఉంటూ వంటలు చేసుకుని తాము తిరిగి పంటలు వేసే వరకు అక్కడే తలదాచుకుంటామని గొర్రెల కాపరులు తెలిపారు.



ఆహారం కోసం తరలిపంపు



తెలంగాణలోని బోధన్ మండల కేంద్రంలోని రాకాసిపేట్ నుంచి తమ గొర్రెల ఆహారం కోసం వాటిని మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు గొర్రెల కాపరి అబ్బు గొండ పేర్కొన్నారు. తనకు వందల సంఖ్యలో గొర్రెలు ఉండటం వల్ల రోజువారీ కూలిగా మరొకరిని తీసుకొని మూడు నెలలు వాటిని కాపాడుకుంటూ అక్కడే ఉంటామని ఆయన పేర్కొన్నారు. - గొర్రెల కాపరి అబ్బుగొండ

క్రికెట్ మ్యాచ్ తిలకించేందుకు

హైదరాబాద్ తరలిన 'బ్లూబెల్స్' విద్యార్థులు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని బ్లూ బెల్స్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో నిర్వహిస్తున్న క్రికెట్ మ్యాచ్ తిలకించేందుకు పాఠశాల కరస్పాండెంట్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో శనివా రం తరలివెళ్లారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడు తూ.. విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు మానసికోల్లాసా న్ని కలిగిస్తున్నందున క్రీడా స్ఫూర్తికి గానూ హైదరాబాద్ పట్టణంలోని ఉప్పల్ స్టేడియంలో ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ తలపడుతున్న క్రికెట్ మ్యాచ్‌ను తిలకించేం దుకు తమ పాఠశాలకు చెందిన 220 మంది విద్యార్థు లను తమ పాఠశాల వాహనాలలో తరలించినట్టు తెలిపా రు. విద్యార్థులకు క్రికెట్ మ్యాచ్ తిలకించేందుకు మొట ్మొదటిసారి క్రికెట్ బోర్డు అనుమతించడం గర్వకారణమ ని ఆయన పేర్కొన్నారు. తరలివెళ్లిన వారిలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.


ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్‌ను తిలకిస్తున్న విద్యార్థులు

పేద ప్రజల గొంతుక.. నవతెలంగాణ

- క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

పేద ప్రజల గొంతుక నవతెలంగాణ అని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశానికి హాజరైన ఆయన నవతెలంగాణ దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు అవసరమైన విషయాలను వారి కష్టాలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొస్తూ వారి సమస్యల పరిష్కారానికి నవతెలంగాణ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీవో రాణి, జెడ్పీటీసీ చంద్రభాగ, ఎంపీఓ సురేకాంత్, ఎమ్మార్వో దశరథ్, సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, కోఆప్షన్ నెంబర్ జాఫర్ష, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

వరి సాగులో జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-దోమకొండ

వరి సాగులో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఏఈవో రాఘవేంద్ర తెలిపారు. బీబీపేట్ మండల కేంద్రంలో వరి పంటలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యాసంగి వరి సాగులో కాండం తొలుచు పురుగు, మోగి పురుగు ఆశించే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని రైతులకు సూచించారు. వరిసాగు నాటిన 20 రోజుల లోపు కారటప్ హైడ్రో క్లోరైడ్ 4జీ గుళికలు ఎకరానికి 8కిలోల చొప్పున ఇసుకతో కలిపి వేసినచో మోగి పురుగును నియంత్రణ చేయవచ్చని తెలిపారు. 20 రోజుల దాటినా వరికి నివారణకు కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 50శాతం యస్‌పి మందును ఎకరానికి 400 గ్రాములు, లేదా క్లోరాంతనిలిప్రోల్ అరవై మీలీలు లేదా టెట్రానిలిప్రోలు వంద మిలీలు ఎకరానికి పిచికారి చేసినట్లయితే మోగి పురుగును నివారించవచ్చని సూచించారు. పొలాల గట్ల మీద కలుపు వల్ల, అధిక యూరియా వాడకం వల్ల అగ్గి తెగులు కూడా కొన్ని చోట్ల ఆశించిందని దాని నివారణకు కోసం ట్రీయసైక్లోజోల్ నూట ఇరవై గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీబీపేట రైతులు పాల్గొన్నారు.


వరి పంటను పరిశీలిస్తున్న ఏఈవో రాఘవేంద్ర

పంటలు పరిశీలించిన ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు



నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని చిన్నఎక్లారా గ్రామ శివారు ప్రాంతంలో సాగవుతున్న యాసంగి మినుము, పొద్దు తిరుగుడు, వేరుశెనగ, జొన్న తదితర పంటలను ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ అనిల్‌రెడ్డి, రేవంత్ శనివారం పరిశీలించారు. శాస్త్రవేత్తలతో పాటు వ్యవసాయ శాఖ ఇంఛార్జి ఏడీఏ కిషన్, మద్నూర్ వ్యవసాయ అధికారి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ చిద్రవార్ పరిశీలించి రైతులకు తగు సలహాలు సూచనలు అందించారు. పంటల పరిశీలనలో రైతులు బస్సెట్టి రాజు, బి.బసవరాజ్, ముద్దావార్ ప్రకాష్, రాజుపటేల్, గంగాధర్, రాజు, బద్రు, సునీల్, మట్ట దేవురా శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగళ్‌పహాడ్ గ్రామపంచాయతీ పాలకవర్గానికి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 31తో పంచాయతీ పాలకవర్గం ఐదేళ్ల పదవీ కాలం పూర్తవుతున్న సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పాలకవర్గానికి పారిశుధ్య కార్మికులకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ బట్టు హనుమాన్లు ఐదేళ్ల సర్పంచి పదవీ కాలంలో గ్రామాభివృద్ధికి సహకరించిన పాలకవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి సాధ్యం కావాలంటే పాలకవర్గం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన గుర్తు చేశారు. గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులకు, కోఆప్షన్ సభ్యులకు పారిశుధ్య కార్మికులను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బట్టుహన్మండ్లు, ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు అరుణ వనజా నాగరాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి, పంచాయతీ కోఆప్షన్ సభ్యులు చిత్యాల హన్మాండ్లు, ముత్యం, పాలకవర్గం సభ్యులు సిరిగిరి రజిత, మన్నే శోభ, నిర్మల, లత, వసంత, సాయమ్మ, కరుణాకర్ గౌడ్, బాబయ్య, పంచాయతీ బిల్‌కలెక్టర్ పద్మావతి, జీపి సిబ్బంది కుంట సంతోష్, గరిగిండ్ల శ్రీనివాస్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-ఎడపల్లి

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండల స్థాయి అధికారులతో, ఎంపీటీసీలతో ఎడపల్లి ఎంపీడీవో గోపాలకృష్ణ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీ కే శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. విద్య రంగంలో అటు ఉపాధ్యాయులు, వైద్య రంగంలో ఇటు వైద్యులు, వ్యవసాయ పరంగా చూస్తే వ్యవసాయ శాఖ అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. అలాగే వైద్య రంగంలో వైద్యులు తమవంతు సేవలను అందించి సమయపాలన పాటించాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు కాగానే ప్రణాళికలో పొందుపరిచిన ముఖ్యమైన పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈపాటికె ప్రణాళికలు మండల పరిషత్ కార్యాలయానికి అందినట్లు ఆయన వివరించారు. సమావేశంలో ఎడపల్లి మండల విద్యాశాఖ అధికారి రామారావు, వైద్యాధికారి వినీత్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి సిద్ది రామేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్, ఎంపీటీసీలు ఆరుగుల వనజ నాగరాజు, మనిషారెడ్డి, స్రవంతి పోతన్న, బిల్లా సుమలత, పద్మ ముత్తన్న, అనిల్‌రెడ్డి, షేక్ జావిద్ బాబా, సంజీవ్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

సిసి, డ్రైనేజీ పనులు ప్రారంభం


సిసి డ్రైనేజీ పనులు ప్రారంభించిన ఎంపీటీసీ శివకుమార్

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని మందర్న గ్రామంలో శనివారం సీసీ డ్రైనేజీ పనులను సర్పంచ్ రావుబా గంగాధర్, ఎంపిటిసి శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి శివకుమార్ మాట్లాడుతూ మండల పరిషత్ నిధుల ద్వారా 2లక్షలతో మందర్న గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ డ్రైనేజీ పనులను చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం ద్వారా మంజూరి చేసిన నిధులతో హూన్స, మందర్న గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో సీసీ డ్రైనేజీ పనులకు మండల పరిషత్ ద్వారా నిధులు మంజూరు చేసిన ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరణ


డైరీని ఆవిష్కరిస్తున్న మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-వర్ని

ఉపాధ్యాయుల సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ ఉపాధ్యాయులకు అండగా నిలబడుతున్న యూనియన్ పిఆర్‌టియు మాత్రమేనని జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో 2024 సంవత్సరం డైరీలను ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ సభ్యులకు డైరీలను అందజేశారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఎస్.రాములు, చందూర్ మండలాధ్యక్షులు ఆర్.రామ్‌చందర్, ప్రధాన కార్యదర్శి ఎం.ఎం.శ్రీనివాస్, మోస్రా మండలాధ్యక్షులు కె.హరిచరణ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యవర్గ సభ్యులతో విహారయాత్ర


కుటుంబసభ్యులతో కలిసిన విహారయాత్రలో కార్యవర్గ సభ్యులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని క్రేమాజ్‌కల్లాలీ సర్పంచ్ రమేష్‌రావ్ దేశాయి ఆధ్వర్యంలో శనివారం గ్రామ పంచాయతీ కార్యవర్గ సభ్యులు తమ కుటుంబ సభులతో కలిసి విహారయాత్రకు వెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ దేశాయి మాట్లాడుతూ.. జనవరి 2024తో చివరివారంతో సర్పంచ్ పదవీకాలం ము గుస్తున్న క్రమంలో నాలుగు పర్యాయాలు జిల్లా, డివిజన్, మండలస్థాయిలో పలు అవార్డులు వరుసగా వచ్చాయి. ఇందుకు సహకరించిన జీపీ కార్యవర్గానికి జ్ఞాపికగా యాదాద్రి, శ్రీశైలం, మహానందితో ఇతర యాత్రలకు వెళ్లడం జరుగుతోందని, సహకరించిన వారందరికి కృత్షతలు తెలిపారు.

విద్యార్థులకు ఆంగ్లభాషపై శిక్షణ


ఆంగ్లబాష శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు ఆంగ్లభాషపై ఇంగ్లీష్ లార్న్ విత్ ఫన్ అంశంపై అనిల్ శిక్షణ ఇచ్చారు. ఆంగ్ల భాష సృజనాత్మకత, స్టోరీ తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు నేర్చుకుంటూ, చుట్టూ ఉన్నవారికి ఆంగ్లం నేర్పగలుగుతారని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధు శ్రీవాత్సవ, ఆంగ్ల అధ్యాపకులు వెంకటరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ జీపీలో ఉపాధిహామీ సమగ్ర సర్వే

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ పరిధిలో ఏడాది కాలంగా నిర్వహించిన ఉపాధిహామీ పనుల సమగ్ర సర్వేను అధికారులు శనివారం నిర్వహించారు. పనిచేసిన కూలీలను నేరుగా కలిసి ఎన్ని రోజులు పనిచేశారు? కూలీ ఎంత వచ్చింది? డబ్బులు ఎవరికైన ఇచ్చారా? పని ప్రదేశంలో అన్ని వసతులు కల్పించారా లేదా? పని చేయకుండానే డబ్బులు చెల్లించారా అని కూలీలతో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం ఉపాధిహామీ రికార్డులను పరిశీలించి తనిఖీలు చేస్తామని అధికారులు తెలిపారు. జీపీ సర్పంచ్ సాయులు, జేపీఎస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్
4
ఆదివారం | జనవరి 28, 2024 | www.navatelangana.com

మున్సిపల్ కార్మికులకు కనీసవేతనాలు అమలు చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) క్యాలెండర్‌ను నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ ఐఏఎస్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా (ఐఎఫ్‌టీయూ) జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 128 మున్సిపాలిటీలలో సుమారు 60 వేల మంది కార్మికులు శానిటేషన్ ఇతర పనులు చేస్తున్నారన్నారు. వీరికి ఇప్పటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదని అన్నారు. ఏపీలో మున్సిపల్ కార్మికులకు నెలకు 21వేలు ఇతర అలవెన్సులతో ఐదు వేలు మొత్తం కలిపి 26వేలు చెల్లిస్తుంటే, మన రాష్ట్రంలో మాత్రం 15,600 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఎన్ఎంఆర్ కార్మికులకు పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ వర్కర్లకు ఇస్తున్న సౌకర్యాలను కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కూడా కల్పించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు కే. రాజేశ్వర్, టి. గోవర్ధన్, జీ.శివకుమార్ నాయకులు కిరణ్, శంకర్, శశికళ, రజిని, సుజాత, రవి కుమార్, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న నాయకులు

హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని పిడిఎస్‌యూ నగర సహాయ కార్యదర్శి వంశీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ హాస్టల్ కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్ ముందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు వెంటనే పెంచాలని, హాస్టల్స్‌కు పక్కా భవనాలు నిర్మించాలని, పెండింగ్‌లోఉన్న స్కాలర్షిప్‌లు వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హాస్టల్ కమిటీ నాయకులు విజయ్, సతీష్, విష్ణు, విజయ్, నారాయణ పాల్గొన్నారు.

యాంటిరేబిస్ టీకాలు వేయించుకోవాలి

- డాక్టర్ బాబురావు


టీకాలు వేస్తున్న వైద్యులు బాబురావు

నవతెలంగాణ-సిరికొండ

ప్రతి ఒక్క పెంపుడు కుక్కలకి యాంటీ రేబిస్ టీకాలు ఉచితంగా వేస్తున్నట్టు డాక్టర్ బాబురావు తెలిపారు. నేటి నుంచి అందుబాటులో ఉంటాయని యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకొని టీకాలు వేయించుకోవాలని అన్నారు. మండలంలోని 21పెంపుడు కుక్కలకు యాంటి రేబిస్ టీకాలు వేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సిరికొండ సర్పంచ్ ఎన్నం రాజారెడ్డి, విడిసి చైర్మన్ బాదాల సంతు, వెటర్నరీ అసిస్టెంట్ మేకల చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి


సైన్స్ టాలెంట్ టెస్ట్ పేపర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-సిరికొండ

విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, సైన్స్ పట్ల ఆసక్తిని, ప్రావీణ్యతను పెంచటానికి, సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ తోడ్పడుతుందని సత్యశోధక్ ప్రిన్సిపాల్, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. నర్సయ్య అన్నారు. నేడు సత్యశోధక్ పాఠశాలలో "చెకుముకి సైన్స్ సంబురాలు-2023"లో నిర్వహిస్తున్న సైన్స్ టాలెంట్ టెస్ట్ పేపర్స్ ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు, పరిశీలనాసక్తిని రేకెత్తించడానికి, శాస్త్రవేత్తలుగా ఎదగటానికి తోడ్పడే విధంగా సైన్స్ అధ్యయనాన్ని పెంపోదించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలనకు, శాస్త్రీయ దృక్పథం, శాస్త్ర ప్రచారం పెంపొందించడం బాధ్యతగా స్వీకరించి, అది నుంచి అవిరళ కృషి చేస్తున్న సంస్థ జనవిజ్ఞాన వేదిక అని అన్నారు. కార్యక్రమంలో జెవివి ప్రతినిధి సతీష్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ సర్పంచుల చేరిక


కాంగ్రెస్ కండువా వేస్తున్న మానాల మోహన్‌రెడ్డి

నవతెలంగాణ- నవీపేట్

మండలంలోని అబ్బాపూర్(ఎం), మట్టయి ఫారం తండా సర్పంచులు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి చేతుల మీదుగా కండువా కప్పుకొని శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామ ప్రజల సంక్షేమం దృష్ట్యా కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు అబ్బాపూర్ (ఎం) సర్పంచ్ శ్రీనివాస్, మట్టయి ఫారం సర్పంచ్ రాము తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మరి కొంతమంది బిఆర్ఎస్ సర్పంచులు పార్టీ మారనున్నట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మృతదేహం లభ్యం

నవతెలంగాణ-బాల్కొండ



బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోదేపల్లీ గ్రామానికి చెందిన గడ్డం సాయన్న (58) గురువారం వరద కాలువలో ప్రమాదవశాత్తు పడి గల్లంతయ్యాడు. రెండు రోజులుగా గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. అయిన ఫలితం లేకపోయింది. గల్లంతైన గడ్డం సాయన్న మృతదేహం శనివారం మోర్తాడ్ శివారులో వరద కెనాల్‌లో దొరికింది. పంచనామ, పోస్టుమార్టం నిర్వహించి దర్యాప్తు చేస్తున్నామని బాల్కొండ ఎస్సై కే .గోపి తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈవో, నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో 2024 సంవత్సరం నూతన క్యాలెండర్ నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గ ప్రసాద్ సార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం లొ వచ్చిన తరువాత దేశవ్యాప్తంగా, విద్యా ప్రవేటికరణ, 2020 నూతన విద్య విధానం రద్దు చేయాలని దేశవ్యాప్తంగా అనేక పోరాటలు చేస్తుందని అన్నారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం నాయకులు నగర సహాయ కార్యదర్శి నవీన్ కృష్ణ నాయకులు పవన్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు, రెగ్యులర్‌కోసం పోరాడుదాం

- ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్
- కేజీబీవీల్లో డిమాండ్లతో కూడినక్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-విలేకరులు

నిజామాబాద్ సిటీ :"కనీస వేతనాలు, రెగ్యులరైజేషన్ కై పోరాడుదాం అని ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ అన్నారు. ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన క్యాలెండర్‌ను నిజామాబాద్, మోపాల్ కేజీబీవీల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. కేజీబీవీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్‌కు ఇప్పటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. వీరికి పీఎఫ్, ఈఎస్ఐ లాంటి ఆరోగ్య, ఉద్యోగ భద్రత లేదని చెప్పారు. కనీస వేతనాలు అమలు కాక, శ్రమదోపిడికి గురవుతున్నారన్నారు. కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచుతూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెం.60 కూడా వీరికి అమలు కావడం లేదని తెలిపారు. పని భారం పెరిగినా ఖాళీలు భర్తీ చేయడం లేదన్నారు. ఇంటర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన కేజీబీవీల్లో పనిభారం మరింత తీవ్రంగా ఉందన్నారు. కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాలేజీలుగా అప్ గ్రేడ్ అయిన కేజీబీవీల్లో కుక్, స్వీపర్, అటెండర్, స్కావేంజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కంప్యూటర్, ఒకేషనల్ ట్రైనర్లకు ఫుల్‌టైం వేతనాలు ఇవ్వాలని, ఏ.ఎన్.ఎంల నైట్ డ్యూటీలను 03 రోజుల నుంచి ఒక రోజుకు తగ్గించాలని అన్నారు. పదవీ విరమణ చేసిన వారికి గ్రాట్యుటీ చెల్లించాలి, చనిపోయిన వారి కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేజీబీవీ నిజామాబాద్ ప్రత్యేక అధికారిని సుప్రజ, యూనియన్ రాష్ట్ర నాయకులు సుమలత, కేజీబీవీ సిబ్బంది ప్రేమ, పుష్పలత, నందిని, సరోజినీ, ఉమారాణి, లక్ష్మీ, నగ్మా, గోదావరి, వాసుకి, మాధవి, నర్సవ్వ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్:నాన్ టీచింగ్ , వర్కర్స్ కనీస వేతనాలు, రెగ్యూలరైజేశన్ కై పోరాడాలని యూనియన్ రాష్ట్ర నాయకురాలు బి. ఈశ్వరి తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియూ) ఆధ్వర్యంలో నాన్ టీచింగ్, వర్కర్స్ డిమాండ్లతో కూడిన క్యాలెండర్ పాఠశాల ప్రత్యేక అధికారిని ప్రగతి ఆవిష్కరణ చేశారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే డిమాండ్ల సాధన కోసం యూనియన్ నాయకత్వంలో పోరాడుతామన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది మోతి, రమ, శారద, విజయమ్మ, చంద్రకళ, నిర్మల, సావిత్రి, ఆండాలు, సాయమ్మ తోయాబ, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో నాన్ టీచింగ్, వర్కర్స్ డిమాండ్లతో కూడిన క్యాలెండర్ ను డిచ్ పల్లి కేజీబీవీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు నాయకులు మాట్లాడుతూ.. పని భారం పెరిగినా ఖాళీలు భర్తీ చేయడం లేదని, ఇంటర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన కేజీబీవీల్లో పనిభారం మరింత తీవ్రంగా ఉందన్నారు. కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేజీబీవీల్లో పనిచేసిన సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగాల్లో సర్వీస్ వెయిటేజీ ఇవ్వాలని, ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ,కాలేజీలుగా అప్ గ్రేడ్ అయిన కేజీబీవీల్లో కుక్, స్వీపర్, అటెండర్, స్కావేంజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కంప్యూటర్, ఒకేషనల్ ట్రైనర్లకు ఫుల్ టైం వేతనాలు ఇవ్వాలన్నారు. పదవీ విరమణ చేసిన వారికి గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. చనిపోయిన వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది సుజాత, కరుణశ్రీ, విజయ, పద్మ, మంజుల, శ్రీకన్య, సుగుణ, కళావతి, భాగ్య, మంజుల, పార్వతమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ :ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ , వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టియూ) ఆధ్వర్యంలో నాన్ టీచింగ్, వర్కర్స్ డిమాండ్లతో కూడిన క్యాలెండర్‌ను కేజీబీవీలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది సుమలత, శోభ, రాధ, విక్టోరియా, అనిత, రూప, సునీత, లక్ష్మి, జయమ్మ, అనసూయ, నసీమ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.


నిజామాబాద్‌సిటీ : డిమాండ్ల క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు, కేజీబీవీ సిబ్బంది

3న నిరసన ర్యాలీని జయప్రదం చెయ్యండి

- పీడీఎస్‌యూ

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న నాయకులు

ఫిబ్రవరి 3న ఢిల్లీలో జరగబోయే నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని ,ప్రగతి నిరోధకంగ ఉన్న నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధ్బంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.నరేందర్, డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ... పది సంవత్సరాలుగా బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగంపై నయా మనువాద, నయా ఉదారవాద దాడులను అమలు చేస్తుందన్నారు. 2020లో తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ప్రగతి నిరోధకంగ ఉందన్నారు. నరేంద్ర మోడి ఈ విధానాన్ని రాష్ట్రాలతో చర్చించకుండా పార్లమెంట్ ఫెడరల్ విధానాలను తుంగలో తొక్కి దేశ ప్రలపై రుద్దుతుందన్నారు. రాజ్యాంగంలో పొందుపరచిన సోషలిస్ట్, సెక్యులరిజం అనే పదాలు ఉండకుండా, ప్రాథమిక హక్కులు ఉండకుండా చేస్తుందన్నారు. విద్యా వ్యాపారీకరణ, కార్పొరేటీకరణ అడ్డు అదుపు లేకుండా చేసేవిధంగా నూతన జాతీయ విద్యా విధానం ఉందన్నారు. ప్రభుత్వ స్కూలు, కాలేజీలు, యూనివర్సిటీలలో శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించే పాఠాలను తొలగించడం, స్కాలర్షిప్లు, ఫెలోషిప్లను ఆపివేయడం సంఘ పరివారం కార్యకర్తలను విద్యాలయాల్లోకి చొప్పించడం జరుగుతుందన్నారు. దీనివలన విద్యార్థుల ఉపాధ్యాయుల అధ్యాపకుల ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే విద్యా సంస్థలోకి బిజెపి సంఘపరివార్ కార్యకర్తలను ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్, పాఠశాలలో, విద్యాలయాల్లో, వాలంటీర్లు కౌన్సిలర్ల పేరు మీద కార్యకర్తలను చెప్పించడం ఈ విధానంలో భాగమని తెలిపారు. మౌలానా ఆజాద్ జాతీయ ఫెలోషిప్, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వచ్చే స్కాలర్షిప్‌లను ఫెలోషిప్‌లను తగ్గించడం తీసి వేయడం జరుగుతుందన్నారు. ఎన్సీఈఆర్టీ పుస్తకాల నుండి సామాజిక ఉద్యమాలు, ప్రజాస్వామ్యం, డార్విన్ పరిణామ సిద్ధాంతం, అనేక స్వాతంత్ర సమరయోధుల చరిత్రలను, ప్రగతిశీల చరిత్రలను తీసివేయించి కేవలం ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాలు పనిచేసిన లేదా హిందూ మత చాందస, మనువాద సంబంధించిన వారి చరిత్రలను లిఖించడం అనేవి దేశ ప్రగతికి ప్రమాదమని తెలిపారు. ఈ పెను ప్రమాద నూతన జాతీయ విద్యా విధానం పాసిస్టు దాడులకు అడ్డుకట్ట వేయడానికి ఫిబ్రవరి 3న ఢిల్లీలో అఖిల భారత నిరసన ర్యాలీ జరగబోతున్నదని ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే. అశుర్,అనిల్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గా ప్రసాద్, కోశాధికారి నిఖిల్, జిల్లా నాయకులు మహిపాల్, మహేష్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో అందించే భోజనంలో నాణ్యతను తనిఖీ చేయాలని నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరంద్ ఐఏఎస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలోగల ప్రభుత్వ పాఠశాలలో కళాశాల హాస్టల్‌లో అందించే భోజనంలో సరైన నాణ్యతను పాటించకపోవడంవల్ల అనేక మంది విద్యార్థులు తరచూ ఆరోగ్య సమస్యలతో సతమతమవుతూ.. కొన్ని సందర్భాల్లో సమస్య తీవ్రతవల్ల ఆసుపత్రి పాలైన సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు. అయితే ఈ సమస్యలపై సంబంధిత శాఖ అధికారులకు తెలిపినా ఫలితం మాత్రం శూన్యంగా ఉందని అన్నారు. సరైన ఆహారాన్ని తీసుకున్నప్పుడే ఒక విద్యార్థి ఆరోగ్యం బాగుండి ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థానాలు చేరుకుంటారన్నారు. కాబట్టి మున్సిపల్ కమిషనర్ మకరంద్ స్పందించి, ప్రభుత్వ విద్యా సంస్థల్లో పెట్టే భోజనంలో ఎంత నాణ్యత ఉందో తనిఖీ చేయాలని ఈ సందర్భంగా కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ తనిఖీలు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారని అన్నారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు వేణు, గణేష్ నగర నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో సమస్యలు తీర్చండి

- ముఖ్యమంత్రికి లేఖలు రాసిన విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

తమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను తీర్చాలని శనివారం మండలంలోని మగ్గిడి గ్రామ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖలు రాశారు. పాఠశాలలో సమస్యలను, అవసరమైన పరికరాల కోసం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పోస్ట్ కార్డు ద్వారా లెటర్ రాశారు. పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యలు ఉపాధ్యాయుల కొరత, టాయిలెట్ల కొరత లాంటి సమస్యలను వివరిస్తూ విద్యార్థులు ముఖ్యమంత్రి ఉత్తరం రాశారు. ఈ ఉత్తరాలన్నీ పోస్ట్ బాక్స్ లో వేయించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ హరిత, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నారాయణ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి :టీజీవీపీ



నిరసన తెలుపుతున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నారాయణ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని టిజివిపి జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ అన్నారు. సరైన అనుమతులు లేని పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యాజమాన్యం చిత్ర పటానికి బురద చల్లి శనివారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ లోని కొన్ని కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలు దిగజారి ప్రవర్తిస్తున్నాయని విమర్శించారు. విద్యాశాఖ అధికారుల, ఆదేశాలను కూడా లెక్కచేయడం లేదని తెలిపారు. అదేవిధంగా భారత రాజ్యాంగానికి కూడా విలువనీయని పరిస్థితి కళ్లకు కట్టినట్టు కనిపిస్తుందన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ జెండా ఎగరవేసిన తర్వాత జెండాకు వందనం చేయాల్సిన ఉండగా వందనం చేయకుండా అగౌరవ పరిచారని అన్నారు. ఉపాధ్యాయులే ఇలా వ్యవహరిస్తే విద్యార్థులకి దేశం విలువ , దేశభక్తి ఎలా పెరుగుతాయని అన్నారు. నారాయణ పాఠశాలపై అనేక ఆరోపణలు ఉన్నాయని, విద్యాశాఖ నియమ నిబంధనలు కూడా వీరికి వర్తించవు అనే చందంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. విద్యాశాఖ అధికారి మాటలు కూడా వీళ్ళు లెక్క చేయడం లేదని అన్నారు. జెండాకు వందనం చెయ్యకుండా అగౌరవపరిచిన నారాయణ యజమాన్యం శివాజీ పటేల్, మహిళా ప్రిన్సిపల్‌పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు అఖిల్ ,సుజిత్ ,వినీత్ , రాజేష్ లడ్డు తదితరులు పాల్గొన్నారు

టిపిఏ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా 2024 డైరీ ఆవిష్కరణ రఘురాజ్ జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ చేతుల మీదుగా ఖిల్లా ప్రాంతంలోని కార్యాలయంలో టిపిఏ డైరీని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘురాజ్ మాట్లాడుతూ.. ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్నాయి కావున పిల్లలకు పరీక్షల సమయంలో ఆందోళనకు గురికాకుండా ఉండడానికి మీరు తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ తరపున మోటివేషన్ క్లాసులు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు ఏ విధంగా పరీక్షలకు ప్రిపేర్ కావాలి. పాజిటివ్ మైండ్‌సెట్‌తో ఉండటానికి మోటివేషనల్ క్లాసులు నిర్వహిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో టిపిఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వంగ శ్రీహరి, జిల్లా కార్యదర్శి సాయికుమార్, వైస్ ప్రెసిడెంట్ రమేష్‌బాబు, సంయుక్త కార్యదర్శి డాక్టర్ రవీందర్, కోశాధికారి నరేందర్, వెంకటేశ్వరరావు,పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

- టీపీజీపీడబ్ల్యూయూ జిల్లా కార్యదర్శి రమేష్

నవతెలంగాణ-సిరికొండ

28న వనపర్తిలో జరుగుతున్న తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చెయ్యాలని ఇఫ్టూ అనుబంధ టిపిజిపిడబ్ల్యూయూ జిల్లా కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. సిరికొండ మండలంలోని, రావుట్ల గ్రామంలో కార్మికులతో కలిసి గోడ ప్రతులను శనివారం ఆవిష్కరించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీల్లో, 60 వేలమంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. 2021 సంవత్సరం పిఆర్సీ నివేదిక ప్రకారం.. అన్నిరంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు 30శాతం ఫిటిమెంట్ అమలుకోసం రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్ 60ను విడుదల చేసిందని తెలిపారు. రాష్ట్రంలో మున్సిపాలిటీలలో విధులు నిర్వహిస్తున్న నైపుణ్యం కలిగిన వారికి 24,500, సెమి, అన్ స్కిల్డ్ పారిశుధ్య కార్మికులకు 22,100, 18000 వేతనాలను అమలు చేశారని వెల్లడించారు. గ్రామ పంచాయితీల్లో జీవో 60 అమలు చేయం పోవడంతో నెలకు రూ.9,500 తక్కువ వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు పని భద్రత కల్పించాలని న్యాయమైన వేతనాలను అందించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ నాయకులు దామోదర్, దువూరి సాయరెడ్డి, మండల నాయకులు రమేష్, పంచాయతీ కార్మికులు రవి, నర్సయ్య, లక్ష్మి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.


మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు, కార్మికులు

3వ రోజు పీజీ పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో పీజీ మూడో, ఐదు, ఏడు, తొమ్మిది సెమిస్టర్ 3వ రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. తెలంగాణ యూనివర్సిటీ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, న్యాయ కళాశాల, దక్షిణ ప్రాంగణం, గిరిరాజ్ డిగ్రీ కళాశాల , ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల , కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల , బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రాల లో పరీక్షలు జరుగుతున్నాయి. ఉదయం పరీక్షకు 1699 అభ్యర్థుల కు గాను 1609 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్ష కు 181 మందికి 180 హాజరయ్యారు.శనివారం జరిగిన పరీక్షలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్. గంటా చంద్రశేఖర్ తెలిపారు.